# ఖాతాదారులకు బీమా తప్పనిసరి



ఖాతాదారులకు అవగాహన కల్పిస్తున్న
లీడ్ బ్యాంకు మేనేజర్ రమణమూర్తి

గుర్ల: బ్యాంకు ఖాతాదారులందరు బీమా తప్పనిసరిగా చేసుకోవాలని లీడ్ బ్యాంకు మేనేజర్ వి.వి. రమణమూర్తి సూచించారు. మండలంలోని ఆనందపురంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జన సురక్ష పథకంపై మంగళవారం అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకులు నుంచి ఓటీపీ, ఈకేవైసీ గురించి అవగాహన కల్పించారు. బ్యాంకు ఖాతాలపై అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి అడిగినా.. ఎటువంటి సమాచారం ఇవ్వకూడదని తెలియజేసారు. ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా పథకంలో చేరడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో డీసీసీబీ జనరల్ మేనేజర్ కేవీవీ సత్యనారాయణ, అసిస్టెంట్ మేనేజర్ ఎ.శ్రీనివాసరావు, గుర్ల డీసీసీబీ మేనేజర్ హరికేశవరావు, సర్పంచ్ మీసాల సత్యవతి పాల్గొన్నారు.